క్లుప్తంగా

నేడు 'స్పందన'

కల్లూరు : ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా కల్లూరు తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నట్లు తహసీల్దార్ సి.నుబువేలు ఆది వారం ఒక ప్రకటనలో తెలిపారు. స్పందన కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని, ప్రజలు ఏమైనా సమస్యలుంటే అర్జీలను సమర్పిస్తే పరిష్కారా నికి చర్యలు తీసుకుంటామన్నారు.

నేడు 'వలంటీర్లకు వందనం'

నందికొట్కూరు రూరల్ : పట్టణంలోని ఎం పీడీఓ కార్యాలయంలో సోమవారం వలంటీ ర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు ఎంపీడీఓ నరేష్‌కృష్ణ తెలిపారు. కార్యక్ర మానికి అన్ని గ్రామాలకు సంబంధించిన వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు హాజరు కావాలని కోరారు.

మహానంది: బండిఆత్మకూరు మండలం పార్న పల్లెలో సోమవారం వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బారెడ్డి శ్రీనివాసరెడ్డి తెలి పారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ పార్న పల్లెలోని టీటీడీ కల్యాణ మండపంలో మధ్యాహ్నం 2 గంటలకు వలంటీర్లకు వంద నం, సాయంత్రం 4గంటలకు నాల్గో విడత వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్ర మాలు ఉంటాయన్నారు. నాయకులు, కార్య కర్తలు హాజరు కావాలని కోరారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథ ప్రచారం



త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథంపై ప్రచారం చేస్తున్న ప్రబోధ సేవా సమితి సభ్యులు

నందికొట్కూరు: పట్టణంలో బైరెడ్డి రాజశేఖర రెడ్డి నగర్‌లో ఆదివారం త్రైత సిద్ధాంత భగ వద్గీత గ్రంథంపై ప్రచారం నిర్వహించారు. ప్రబోధ సేవా సమితి సభ్యులు రామచం ద్రుడు, మునిదాసు మాట్లాడుతూ.. కోరికలు, కర్మలు పుట్టిగా లేకుండా పోతే ఉత్తరాయణం రోజు మోక్షం కలిగి విముక్తి కలుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, కుమార్, సంజీవ, చక్రపాణి, పార్థసారధి, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

మిడుతూరు: సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని ఎస్‌ఐ జగన్‌మోహన్ సూచించారు. ఆదివారం ఆయన మాట్లా డుతూ ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి ఎవ రైనా ఫోన్ చేసినా, నేరుగా కలిసినా అలాంటి వారి సమాచారాన్ని పోలీసులకు తెలియజేయా లన్నారు. తెలియని ఫోన్ల నుంచి బ్యాంకు అకౌంట్, పాన్ నంబర్, ఆధార్ నంబరు అప్‌డేట్ చేసుకునేందుకు లింకును క్లిక్ చేయా లని సందేశాలు వస్తే స్పందించకూడదన్నారు.

ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యకు దరఖాస్తు చేసుకోండి

పాములపాడు: ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యాభ్యాసం కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ బాలాజీనాయక్ ఆదివారం ఓ ప్రకట నలో తెలిపారు. 2024–25 విద్యాసంవత్సరా నికి గాను విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం ఈనెల 23 నుంచి మార్చి 14 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆయా గ్రామాల్లోని సచివాలయాల్లో ఉచితంగా ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు.

శివలీలలపై హరికథ



శివలీలలు పై హరికథ వినిపిస్తున్న దివ్యశ్రీ

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల దేవస్థానం నిర్వహి స్తున్న ధర్మపథం కార్యక్రమంలో భాగంగా ఆది వారం ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళా వేదికపై గుంటూరుకు చెందిన టి.దివ్యశ్రీ వారిచే శివలీలలు పై హరికథ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వయోలిన్ సహకారాన్ని టి.శేషుదుర్గ, తబలా సహ కారాన్ని ఎం.వి.పవన్‌కుమార్ అందించారు.

పంటలు దెబ్బతింటున్నాయని ఫిర్యాదు

జూపాడుబంగ్లా: నేషనల్‌హైవే రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్న కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల పం టలు దుమ్ముకొట్టుకుని దెబ్బతింటున్నాయని మండలంలోని చెందిన రైతులు ఆదివారం జూపాడుబంగ్లా పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నేషనల్ హైవే 340సీ రోడ్డు నిర్మాణ పనుల వల్ల రోడ్డు పక్కన ఉన్న పొగాకు, కంది, మినుము, బంతిపూల తోటలు దుమ్ముకొట్టుకు పోతున్నాయని రైతులు పేర్కొంటున్నారు. కాంట్రాక్టర్లు రోడ్డు వెంట నీళ్లు చల్లకుండా నడిపేగంతో ఇష్టానుసారంగా భారీవాహనాలు నడుపుతుండటంతో దుమ్మూ, ధూళి లేచి పం టలపై పేరుకుపోతోందని వాపోయారు. ఈ విషయమై జూపాడుబంగ్లాకు చెందిన రైతు బాబు కాంట్రాక్టర్ల దృష్టికి తీసుకెళ్లినా పట్టించు కోవడం లేదన్నారు. కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుని దుమ్మూధూళి పేరుకుపోయి దెబ్బ తిన్న పంటలకు నష్టపరిహారం ఇప్పించాలని కోరారు.

- గుంతలమయంగా తూడిచెర్ల–పారుమంచాల రోడ్డు
- పట్టించుకోని టీడీపీ ప్రభుత్వం
- నిధులు మంజూరు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- రెండు మాసాల్లో పూర్తైన రోడ్డు నిర్మాణం
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు, ప్రజలు

ప్రయాణం ఇక సాఫీగా..



నాడు గతుకులమయంగా ఉన్న పారుమంచాల - తూడిచెర్ల రోడ్డు



నేడు నూతనంగా నిర్మించిన తారు రోడ్డు

జూపాడుబంగ్లా: చంద్రబాబు పాలనలో కేవలం ఏడు కిలోమీటర్ల మేర ఉన్న తూడిచెర్ల–పారుమం చాల రోడ్డును విస్మరించటంతో అడుగు అడుగునా గుంతలమయంగా మారింది. అతుకులు, గతుకు లమయంగా మారిన పారుమంచాల–తూడిచెర్ల రోడ్డు వెంట ప్రయాణించేందుకు ప్రయాణికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. వైఎస్సా ర్‌సీపీ ప్రభుత్వం నిధులు మంజూరు చేయ డంతో రెండు నెలల్లో రోడ్డు నిర్మాణం పూర్తవ్వడంతో ప్రయాణం సాఫీగా సాగుతోంది.

7 కిలో మీటర్ల ప్రయాణం 45 నిమిషాలు పట్టేది

పారుమంచాల–తూడిచెర్ల గ్రామాల మధ్యన కేవలం ఏడు కిలోమీటర్ల దూరం ఉన్నప్పటికీ రోడ్డు సక్రమంగా లేకపోవటంతో ఆటోలు కూడా తిరిగేవి కావు. గతుకులమయమైన రోడ్డుపై ఆర్టీసీ బస్సులు, ట్రాక్టర్లు పరిస్థి తుల్లో ద్విచక్రవాహనాల దారులు మాత్రమే తిరి గేవారు. గుంతలమయమైన రోడ్డులో ఏడుకిలోమీ టర్ల దూరం ప్రయాణానికి కనీసం 45నిమిషాల సమయం పట్టేది. ప్రజాప్రతినిధుల ద్వారా నరక యాతనంగా మారిన పారుమంచాల–తూడిచెర్ల



రోడ్డు దుస్థితిని తెలుసుకొన్న ముఖ్యమం త్రి జగన్‌మోహన్‌రెడ్డి పారుమంచాల నుంచి తూడిచెర్ల మీదుగా మద్దూరు వరకు బీటీరోడ్డు నిర్మాణానికి రూ.4.8 కోట్ల నాబార్డు కింద నిధులు మంజూరు చేశారు. పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ నిర్ణీత గడువు ముగియకముందే రోడ్డును నిర్మించి ప్రయాణికుల ప్రయాణం సాఫీగా సాగేలా చేయటంతో పారుమంచాల, తూడిచెర్ల, వాడాల, మద్దూరు, రేగడగూడూరు తదితర గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వదేళ్ల నరకయాతన నుంచి విముక్తి

నరకయాతనంగా మారిన పారుమంచాల–తూడి చెర్ల రోడ్డు ప్రయాణం నుంచి పదేళ్ల అనంతరం విముక్తి కలిగింది. రోడ్డు సక్రమంగా లేని కారణం గా తూడిచెర్ల, వాడాలకు వెళ్లే ప్రయాణికులు నం దికొట్కూరు నుంచి పాములపాడుకు చేరుకొని అక్కడి నుంచి వాడాలకు వెళ్లేవారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. ప్రస్తుతం పారుమంచాల–తూడిచెర్ల రోడ్డు నిర్మాణం పూర్తికావటంతో ఈ మార్గంలోని ప్రయాణాలు సాగిస్తున్నారు.

ప్రయాణం సాఫీగా సాగుతుంది



పారుమంచాల నుంచి కేవలం ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న మా తూడి చెర్ల గ్రామానికి చేరుకోవా లంటే తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారం. ప్రస్తుతం పారుమంచాల నుంచి తూడిచెర్లకు నూతన రోడ్డు నిర్మించటంతో ప్రయాణం సాఫీగా సాగుతుంది. ఎలాంటి ఇబ్బం దుల్లేకుండా బైక్‌పై ఇంటికి చేరుకోగలుగుతున్నాం.

– చెన్నారెడ్డి, ఉపసర్పంచ్, తూడిచెర్ల

ఒక్క కుదుపులేకుండా ప్రయాణం సాగుతుంది



టీడీపీ పాలనలో నిర్మించలేని పారుమంచాల–తూడిచెర్ల రోడ్డును ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిధులు మంజూరు చేసి రోడ్డును నిర్మింపజేయటం సంతోషం గా ఉంది. గతంలో గతుకులుగా ఉన్న రోడ్డులో ప్రయా ణించేందుకు తీవ్ర ఇబ్బందులు పడేవాళ్లం. ఇప్పుడు ఒక్క కుదుపులేకుండా ప్రయాణం సాఫీగా సాగిపో తుంది. పదేళ్ల ప్రయాణ కష్టాలు తీరినందుకు సంతో షంగా ఉంది.

– పద్మనాభయ్య, తూడిచెర్ల

మహానందిలో కంచి పీఠం ప్రతినిధులు



ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన పీఠం ప్రతినిధులు

మహానంది: మార్చినెలలో కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ విజయేంద్రసరస్వతి స్వామి మహానందికి వస్తున్నట్లు ఆలయ ఈఓ కాపు చం ద్రశేఖర్‌రెడ్డి, వేదపండితులు రవిశంకర అవధాని తెలిపారు. పీఠాధిపతి పర్యటనకు సంబంధించి ఏర్పాట్లలో భాగంగా ఆదివారం రాత్రి కంచిపీఠం ప్రతినిధులు మహానందికి వచ్చారు. ఈ మేరకు పూజలు, పీఠాధిపతి వసతి, తదితర ఏర్పాట్లపై చర్చించారు. ఇదిలా ఉండగా పీఠాధిపతి శ్రీశైలం లో జరుగుతున్న కుంభాభిషేకం కార్యక్రమానికి హాజరవుతున్నారని, ఆయనతో చర్చించి తేదీని ఖరారు చేస్తామన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

గోస్పాడు: వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి గోపాల్ అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని సూచించారు. వేసవి సీజన్ ప్రారంభమైనందున ఎండలు పెరుగుతున్నాయని, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



మృతి చెందిన వెంకటరమణగౌడు

జూపాడుబంగ్లా: ఆటో బోల్తా పడిన ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన జూపాడుబంగ్లాలో ఆది వారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ మేరీ జయంతి తెలిపిన వివరాల మేరకు.. జూపాడుబంగ్లాకు చెం దిన ఆటో డ్రైవర్ హమీద్‌బాషా జూపాడుబంగ్లా నుంచి ఆత్మకూరుకు ప్రయాణికులతో బయలుదే రాడు. మార్గమధ్యలో ఐనుకూరు వద్ద ముందు వెళ్తున్న వాహనం సడన్ బ్రేక్ వేయడంతో ఆటోను అదుపు చేసే ప్రయత్నంలో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న వెలిగొండ మండలం ప్రాతకోట గ్రామానికి చెందిన బాల వెంకటరమ ణగౌడు(54) కింద పడటంతో తీవ్ర గాయా లయ్యాయి. చికిత్స నిమిత్తం 108లో నందికొట్కూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు చికిత్సప్రారంభించేలోగానే మృతిచెందినట్లు ఎస్‌ఐ తెలిపారు. బంధువుల పెళ్లికి వెళ్తున్నానని ఇంటి నుంచి బయలుదేరిన భర్త రోడ్డు ప్రమాదం లో మృతి చెందడంతో భార్య పద్మావతి రోదిస్తున్న తీరు పలువురిని కలిచివేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అనుమతులు వచ్చేశాయ్



రుద్రవరం కలప డిపో నుంచి లారీలో వెదుర్లను బయటకు తరలిస్తున్న దృశ్యం

రుద్రవరం: స్థానిక కలప డిపో నుంచి వెదుర్లను బయటకు తరలించుకెళ్లేందుకు అవసరమైన అను మతులు వచ్చేశాయి. దీంతో ఆదివారం డిపోలో నుండి నెలకొంది. కలప డిపోలో వెదుర్ల వేలం ముగిశాక అక్కడి నుంచి వివిధ ప్రాంతాలకు వాటిని తరలించుకునేందుకు సంబంధించిన అను మతులు అటవీ శాఖ ఉన్నతాధికారుల నుంచి మూడు నాలుగు రోజుల్లో వచ్చేవి. అయితే ఈ ఏడాది 11 రోజులు దాటినా రాకపోవడంతో ఈ నెల 17న 'సాక్షి'లో 'అనుమతులు ఆలస్యం' శీర్షి కన కథనం ప్రచురితమైంది. కథనానికి అధి కారులు స్పందించి అనుమతులు మంజూరు చేశారు. ఆ వెంటనే కాంట్రాక్టర్లు వేలంలో దక్కిం చుకున్న వెదుర్లను లారీల్లో తరలించడం ప్రారం భించారు. అలాగే డిపోలో చిందర వందరగా పడి ఉన్న వెదుర్లను కూలీలు తరగతుల వారీగా విభజించి ఒకచోట పేర్చుతున్నారు.

కేసీ కాల్వకు నీరు విడుదల

గూడూరు: కేసుల రిజర్వాయర్ నుంచి కర్నూలు ప్రజల తాగునీటి అవసరాల కోసం కేసీ కాల్వకు ఆదివారం 159 క్యూసెక్కుల నీటిని విడుదల చేసి నట్లు డ్యాం అధికారులు తెలిపారు. ప్రస్తుతం డ్యాం లో 0.242 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు.

స్నేహితుని కుటుంబానికి భరోసా



మృతుడు రాజేష్ తండ్రి సత్యాలుకు ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

జూపాడుబంగ్లా: గుండెపోటుతో మృతిచెందిన డ్రైవర్ రాజేష్ కుటుంబానికి అతని స్నేహితులు ఆదివారం ఆర్థిక సహాయం అందజేసి భరోసా కలి ్పంచారు. మండలంలోని తరిగోపుల గ్రామానికి చెందిన రాజేష్ లారీడ్రైవర్‌గా పనిచేస్తూ భార్య సుమలత, పిల్లలు కార్తీక్‌బాబు, ఉదయ్‌తేజలను పోషించుకునేవాడు. ఈనెల 7న రాజేష్ గుండెపో టుతో మృతిచెందడంతో అతని కుటుంబం ఆర్థికలేమితో ఇబ్బందులకు గురయ్యారు. విషయం తెలుసుకున్న మృతుని స్నేహితులు చేయిచేయి కలిపి రూ.22,600ల నగదును పోగు చేసి మృతుని తండ్రి సత్యాలుకు అందజేసి మానవత్వం చాటుకున్నారు. కార్యక్రమంలో జివ్వాజి రాజశేఖర్‌గౌడ, పక్కీర్‌సాహెబ్, రమణ తదితరులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్లు, వీల్ చైర్స్ పంపిణీ



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్లు, చక్రాల కుర్చీలు పంపిణీ చేసిన దృశ్యం

నంద్యాల(వ్యవసాయం): లయన్స్ సేవలు మరిం త విస్తృతం చేస్తామని క్లబ్ జిల్లా గవర్నర్ నాగేశ్వర రావు యాదవ్ పేర్కొన్నారు. క్లబ్ నంద్యాల అధ్య క్షుడు పీవీ సుధాకర్ రెడ్డి, కార్యదర్శి సోమేశుల నాగరాజు, కోశాధికారి మామిళ్ల నాగరాజు ఆధ్వ ర్యంలో రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడి టోరియంలో ఆదివారం రూ.8లక్షల విలువైన కుట్టు మిషన్లు, వికలాంగ యంత్రాలు, దివ్యాంగు లకు చక్రాల కుర్చీలు పంపిణీ చేశారు. అలాగే మహానంది రోడ్డులోనున్న ఎయిం ఫర్ సేవ బాలి కల ఛాత్రాలయంలో ఉన్న 50 మంది బాలికలకు రూ.3లక్షల విలువైన మోటార్‌తో పనిచేసే 15 కుట్టుమిషన్లు, 9 చక్రాల కుర్చీ లు, కాస్మొటిక్ కిట్లు, విద్యా సామగ్రి అందజేశారు. రాష్ట్ర లయన్స్ సంస్థల మాజీ చైర్మన్ ఎవీఆర్ ప్రసాద్, జిల్లా క్యాబినెట్ సెక్రటరీ రామరాజు పాల్గొన్నారు.

పెద్దమ్మకు ప్రత్యేక పూజలు



పూజలందుకుంటున్న అమ్మవారు

దొర్నిపాడు: మండలంలోని డబ్ల్యూ గోవిందిన్నె గ్రామంలో వెలసిన మూలపెద్దమ్మ అమ్మవారికి భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. స్థానికు లతో పాటు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు అమ్మవారికి అభిషేకాలు, హారతులు పట్టారు. గాజులు, నిమ్మకాయలు, చీరలు, పిండి వంటలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

తీరనున్న నీటి సమస్య



బోరు నుంచి పారుతున్న నీటిని పరిశీలిస్తున్న సర్పంచు, ప్రజలు

పాములపాడు: మండలంలోని ఇస్కాల గ్రామంలో తాగునీటి సమస్య తీరనుంది. ప్రస్తుతం గ్రామం లో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుకు చెరువు దగ్గరి బోరు నుంచి నీటిని సరఫరా చేసేవారు. అయితే ఆ నీరు అవసరాలకుగాను ఉండటంతో తాగడానికి పనికిరా కుండా పోయాయి. దీంతో గ్రామంలో ప్రజలకు నీటి సమస్య ఉత్పన్నమైంది. విషయాన్ని ఎంపీపీ తొగురు సరోజిని వర్ధినియ, జెడ్పీటీసీ జ్యోతి రామ లింగేశ్వరరెడ్డిల దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లారు. వెంటనే వారు ఎంపీడీఓ నర్సన్నకి తో కలిసి వెళ్లి గ్రామంలో పరిస్థితిని పరిశీలించారు. జగనన్న కాలనీలో ఇటీవల వేసిన బోరులో పుష్కలంగా నీరుండటంతో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుకు ఎక్కించి గ్రామంలోకి సరఫరా చేసేందుకు సన్నాహాలు చేశారు. ఎంపీపీ నిధులు సుమారు రూ.2లక్షలు వెచ్చించి నూతన ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేశారు. జగనన్న కాలనీ నుంచి పైపులైన్ నిర్మాణం చేపట్టారు. ప్రస్తుతం ఆ బోరు నుంచి నీటిని విడుదల చేశారు. దీంతో ఇస్కాల గ్రామ ప్రజలకు నీటికష్టాలు తీరుతాయని ప్రజలు ఆనం దం వ్యక్తం చేశారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం



ప్రత్యేక అలంకరణలో వీరభద్ర స్వామి.



గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

నంద్యాల(వ్యవసాయం): స్థానిక బైర్మల్ వీధిలో ఉన్న భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం 21 వార్షి కోత్సవాన్ని ఆలయ పురోహితులు సాంబయ్య స్వామి ఆధ్వర్యంలో ఆదివారం వైభవంగా నిర్వహించారు. తెల్లవజామున నుంచే స్వామివారికి సుప్రభాత సేవ, పంచామృత అభిషేకాలు, అర్చనలు తదితర విశేష పూజలు జరిపించారు. అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పురవీధుల్లో ఊరేగించారు. ఈ సం దర్భంగా వీరశైవులు ప్రదర్శించిన నందికోలు సేవ, ఖడ్గ ఉద్భారణ అలరించాయి. ఈశ్వరప్ప, రాజు, శ్రీని వాసులు, నాగేంద్ర, శంకరప్ప, సురేష్, మల్లికార్జున, వీరభద్రప్ప పాల్గొన్నారు.

సుబ్రమణేశ్వరుడి సన్నిధిలో అనంతపురం జిల్లా జడ్జి



జడ్జి దంపతులను సత్కరిస్తున్న ఆలయ అధికారులు

పాణ్యం : మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ వల్లి సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని ఆది వారం అనంతపురం జిల్లా జడ్జి శ్రీనివాస్, కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. ఈఓ రామక్రిష్ణ, అర్చ కులు ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలి కారు. స్వామివారికి విశేష పూజలు నిర్వహించుకు న్నారు. పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో వెలసిన శ్రీనాగలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేశారు. ఆలయ చరిత్ర గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, అర్చకులు నారాయణ, సురేష్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

సిద్ధం సభకు భారీగా తరలిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు



పారుమంచాల నుంచి తరలివెళ్తున్న జెడ్పీటీసీ పోచా, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు



నందికొట్కూరు నుంచి మున్సిపల్ వైర్మన్ సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాప్తాడు సభకు బయలుదేరిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు, కార్యకర్తలు



ఇస్కాల గ్రామం నుంచి వెళ్తున్న గ్రామస్తులు



ఆత్మకూరు నుంచి తరలి వెళ్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు



పగిడ్యాల నుంచి సిద్ధం సభకు తరలివెళ్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

నందికొట్కూరు: నియోజకవర్గం నుంచి సుమారు 10 వేల మంది అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగిన సిద్ధం సభకు వెళ్లినట్లు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలో జై జగన్, మళ్లీ సీఎం జగనన్నే అంటూ ప్రధాన రహదారిపై పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు. ఆయా మండలాల నుంచి పెద్ద సంఖ్యలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. వంద బస్సులు, 150 వాహనాలలో రాప్తాడుకు వెళ్లినట్లు చైర్మన్ చెప్పారు.

జూపాడుబంగ్లా నుంచి..

జూపాడుబంగ్లా: త్వరలో జరుగనున్న ఎన్నికల సమ రానికి సిద్ధమంటూ అనంతపురం జిల్లా రాప్తాడులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహిం చిన సిద్ధ సభకు ఆదివారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. తాటిపాడు గ్రామానికి చెందిన వైఎ స్సార్‌సీపీ జిల్లా జాయింట్ సెక్రటరీ కోనేటి తిరుమ లేశ్వరరెడ్డి, లాయర్ చంద్రశేఖర్‌రెడ్డి, జూపాడుబం గ్లాకు చెందిన సూదిరెడ్డి రమేష్‌రెడ్డి, తర్తూరు నాగి రెడ్డి, మండ్లం తోకలక్ష్మారెడ్డి, భాస్కర్‌రెడ్డి, పారు మంచాల జెడ్పీటీసీ పోచాజగదీశ్వర్‌రెడ్డి, హేమశేఖ రరెడ్డి, పి.లింగాపురం సర్పంచ్ నాగార్జునరెడ్డి, తరి గోపుల కృష్ణారెడ్డి,గోపాల్‌రెడ్డి, 80బన్నూరు మద్దిలేటిరెడ్డి, తంగడంచ గోపాల్, దినేష్, కరుణాక ర్‌రెడ్డి, భాస్కరాపురం గోవిందు, ఆధ్వర్యంలో మం డలంలోని వివిధ గ్రామాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు కార్లు, బస్సులలో భారీగా తరలివెళ్లారు.

బయలుదేరిన పగిడ్యాల మండల నాయకులు

పగిడ్యాల: రాష్ట్ర కాపువైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి పిలుపు మేరకు సిద్ధం సభకు మండలంలోని ముచ్చుమర్రి, నెహ్రూనగర్, పగిడ్యాల, సంకిరేణి పల్లె, లక్ష్మాపురం, ప్రాతకోట, ఘణపురం తదితర గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో ప్రత్యేక బస్సుల్లో తరలివెళ్లారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పుల్యాల నాగిరెడ్డి, ఎంపీపీ మండ్ల మల్లేశ్వరి, వైస్ ఎంపీపీలు పల్లె అరుణమ్మ, శ్యామలమ్మ, ఎంపీటీ సీలు కావలి, గోపాల్, ప్రియాంకలతో పాటు సర్పంచులు శేషన్న, ప్రభాకర్‌రెడ్డి, పెద్దాంజనే యులు, రాధమ్మ, మండల కోఆప్షన్ సభ్యుడు ఆస్రాంబాషా, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్లు దివాన్‌సాహెబ్, సచివాలయ మండల కన్వీనర్ రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు, కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు.

ప్రతి గ్రామం నుంచి అధిక సంఖ్యలో..

పాములపాడు: అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగిన సిద్ధం సభకు మండలం నుంచి జనం వందలు సం ఖ్యలో ఆదివారం తరలి వెళ్లారు. మండలంలోని ప్రతి గ్రామం నుంచి బస్సుల్లో, ఇతర వాహనాల్లో జనం వెళ్లడం చూస్తుంటే మళ్లీ వైఎస్సార్‌సీపీ జెండా ఎగరడం ఖాయమనిపిస్తోందని పలువురు చర్చిం చుకున్నారు.

మిడుతూరు/నందికొట్కూరు రూరల్ : మండలం కేంద్రాలతో పాటు అన్ని గ్రామాల్లోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఏపీ కాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా రాప్తాడులో నిర్వహించిన సిద్ధం సభకు భారీగా తరలి వెళ్లారు. తమకు కేటాయించిన ప్రైవేటు వాహనాల్లో తరలి వెళ్లి సభను విజయవం తం చేశారు.

శ్రీశైలం నియోజకవర్గం నుంచి రాప్తాడుకు..

ఆత్మకూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డి అనంతపురం జిల్లా రాప్తాడులో నిర్వహించిన సిద్ధం బహిరంగ సభకు శ్రీశైలం నియోజకవర్గం నుం చి భారీ ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం తరలి వెళ్లారు. ఎమ్మెల్యే శిల్పాచక్రపాణి రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు, శ్రీశైలం, బండిఆత్మ కూరు, మహానంది మండలాల అధ్యక్షులు సయ్యద్ మీర్, రామమోహన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, మహేశ్వర రెడ్డి, రజాక్ ఆధ్వర్యంలో దాదాపు 100 వాహనాల్లో భారీ స్థాయిలో అభిమానులు తరలి వెళ్లారు. వేకువ జాము నుంచే అభిమానులు ముఖ్యమంత్రి వైఎస్ జ గన్‌మోహన్‌రెడ్డి సిద్ధం సభకు ఉత్సాహంగా వైఎస్సా ర్‌సీపీ బ్యానర్లు, టోపీలు, పార్టీ పతాకాలను చేతబట్టి అనంతపురం తరలి వెళ్లారు. నియోజకవర్గంలో దాదాపు 8 నుంచి 10వేల మంది అభిమానులు బహి రంగ సభకు తరలి వెళ్లినట్లు తెలిపారు.

వెలుగోడు నుంచి తరలి వెళ్లిన నాయకులు

వెలుగోడు: అనంతపురం జిల్లా రాప్తాడులో ఆది వారం నిర్వహించిన సిద్ధం సభకు మండలం నుం చి వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాయకులు, పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. వైఎస్ జగన్ ని మరోసారి ముఖ్యమంత్రి ని చేసేందుకు తాముంతా సిద్ధమని నాయకులు వెల్లడించారు.

మహానంది: అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగిన సిద్ధం సభకు మహానంది, బండిఆత్మకూరు మండ లాల నుంచి నాయకులు, కార్యకర్తలు వేలాది సం ఖ్యలో బస్సుల్లో తరలి వెళ్లారు. ఎమ్మెల్యే శిల్పాచక్ర పాణిరెడ్డి ఆదేశాల మేరకు రెండు మండలాల పార్టీ అధ్యక్షులు కొమ్మా మహేశ్వరరెడ్డి, బారెడ్డి శ్రీనివా సరెడ్డిల ఆధ్వర్యంలో అన్ని గ్రామాల నుంచి నాయ కులు వెళ్లారు.